

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

ఆదివారం, 12.04. 2026


## అండగా నిలిచిన గ్రామస్తులు

రాయికల్, ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర):

మండలంలోని మూటపల్లి గ్రామానికి చెందిన బుడిమే నారాయణ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. భయ్యని అజయ్ ముందుకు వచ్చి నారాయణ--లక్ష్మి దంపతుల కుమార్తె గౌతమి, కుమారుడు రాజేష్‌కు నిత్యావసర సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “కుటుంబానికి ఎటువంటి అవసరం వచ్చినా మేము అందుబాటులో ఉంటాం” అని భరోసా ఇచ్చారు. సహాయం అందించిన అరవింద్, అజయ్‌లకు నారాయణ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగెం కీర్తన--రమేష్‌తో పాటు యువకులు పాల్గొన్నారు



# చెరువుల సుందరీకరణకు..


# 5.82 కోట్లు



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, విజన్ ఆంధ్ర

7 లో

## ఘనంగా పూలే జయంతి వేడుకలు



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల ప్రతినిధి, విజన్ఆంధ్ర:

సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసం అని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా విప్లవానికి నాంది పలికిన ఆయన మహిళల విద్యకు ప్రాధాన్యతనిస్తూ తొలి బాలికల పాఠశాలను స్థాపించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి శ్రమించి, అణగారిన వర్గాలకు సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపట్టారు. దేశంలోని అణగారిన వర్గాల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్య, న్యాయం కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తి దాయకమని తెలిపారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం ప్రస్తుత ప్రభుత్వానికి మార్గదర్శకమని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మహనీయుల



జయంతుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదలు, దళితులు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12.04. 2026

## అంజన్న సన్నిధిలో...
## సాయి ధరమ్ తేజ్ ప్రత్యేక పూజలు



**మల్యాల, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ):**

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని ప్రముఖ హీరో సాయి ధరమ్ తేజ్ శుక్రవారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.?అనంతరం సాయి ధరమ్ తేజ్ స్వామివారిని దర్శించుకుని, ఆలయ గర్భాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తన మొక్కులను చెల్లించుకున్న అనంతరం కొద్దిసేపు ఆలయ ప్రాంగణంలో గడిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు వేదోక్త ఆశీర్వచనాలు అందజేయగా.. ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి శాలువా కప్పి సత్కరించి, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ప్రియతమ నటుడిని చూడటానికి అభిమానులు, భక్తులు ఆలయ పరిసరాల్లో ఆసక్తి కనబరిచారు. ఈ కార్యక్రమంలో మల్యాల సీఐ నీలం రవి, ఆలయ పర్యవేక్షకులు ఉపాధ్యాయ చంద్రశేఖర్ ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యా లలో ఉద్యానవన పంటల సాగుపై ప్రత్యేక దృష్టి

**మల్యాల, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ):**

మల్యా ల మండలంలోని మద్దుట్ల గ్రామంలో సాగు చేస్తున్న అవకాడో (వెన్న పండు)



తోటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి లత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సాగు విధానం మరియు పంట ఎదుగుదలపై రైతులతో చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సాంప్రదాయ పంటలకు భిన్నంగా అవకాడో వంటి ఉద్యానవన పంటలను సాగు చేయడం వల్ల రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సలహాలు, సూచనలు పాటిస్తూ సాగు చేస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఆమె రైతులకు సూచించారు. మార్కెట్‌లో అవకాడోకు మంచి డిమాండ్ ఉన్నందున, రైతులు ఇటువంటి లాభదాయకమైన పంటల వైపు మొగ్గు చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అనిల్, స్థానిక రైతులు మరియు ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## హుజురాబాద్ డంపింగ్ యార్డ్ రద్దు చేయాలి

**కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**విజన్ ఆంధ్ర, హుజురాబాద్ (ఏప్రిల్ 11)**

హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ ని కలిసి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల కేవలం హుజురాబాద్ మండలం,పట్టణ ప్రజలకే కాకుండా చుట్టుపక్కల ఉన్న సైదాపూర్, కేశాపట్నం, మానకొండూర్ భీమదేవరపల్లి మండలాల ప్రజలు మరియు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. డంపింగ్ యార్డ్ కారణంగా గాలి, నీరు, భూమి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, ముఖ్యంగా రైతుల వ్యవసాయ భూములు, పంటలు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజల ఆరోగ్యం, రైతుల భవిష్యత్తు మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా హుజురాబాద్‌లో ఏర్పాటు చేయాలనుకుంటున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే రద్దు చేయాలని కలెక్టర్ ని కోరారు.ఎమ్మెల్యే తో రాజ కార్పొరేషన్ మాజీ చెర్మన్ బండ శ్రీనివాస్,మున్సిపల్ చెర్మన్ ప్రశాంత్ కుమార్,కౌన్సిలర్ రవీందర్ రావు రాజపల్లి సర్పంచ్ మల్లరెడ్డి,మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి మాజీ రాజూ చెర్మన్ కొండల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ రమేష్ ఉప సర్పంచ్ సతీష్,శ్రీనివాస్ ఉన్నారు

# ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

## - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడతల ప్రణవ్

**విజన్ ఆంధ్ర,హుజూరాబాద్ (ఏప్రిల్ 11)**




మాజీ మంత్రి,దివంగత నేత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే టైగర్ గా పేరొందిన ముద్దసాని దామోదర్ రెడ్డి విగ్రహ ఏర్పాటును జమ్మికుంట వీణవంక రహదారిలో ఏర్పాటు చేస్తామని సంచలన ప్రకటన చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కరీంనగర్ పట్టణ పరిధిలోని సదాశివపల్లిలో 14వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యకర్తలకు అపదవస్తే ఆదుకునే నేతగా,పని విషయంలో ఎంత నిబద్ధతగా ఉంటాడో ప్రజలందరికీ తెలిసిందే.వారి విగ్రహ ఏర్పాటు ప్రకటనతో అప్పటి కమలాపూర్ నియోజకవర్గ నాయకులతో పాటు ప్రస్తుతం ఉన్న హుజూరాబాద్ నియోజక వర్గనాయకులు ,రాజకీయాలకు అతీతంగా దామోదర్ రెడ్డిని అభిమానించే ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో నుండే విగ్రహ ఏర్పాటు కావాలని ఆయన అభిమానులు కోరుకోగా 14 సంవత్సరాల తర్వాత తొలి ప్రకటన ప్రణవ్ చేయడం రాజకీయాల్లో శుభపరిణామం.ఈ విగ్రహ ఏర్పాటుతో ఆయన గొప్పతనం నేటి యువతరానికి తెలుస్తుందని ప్రణవ్ అన్నారు

## రాంరెడ్డిపల్లె గ్రామంలో పోచమ్మ--
## పోతురాజు దేవతల ప్రతిష్టాపన మహోత్సవం

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రాంరెడ్డిపల్లె గ్రామంలో శ్రీ పోచమ్మ, పోతురాజు దేవతల ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవానికి సంబంధించి ప్రత్యేక ఆహ్వాన పత్రికను విడుదల చేసి, గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులను పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఏప్రిల్ 10, 2026 నుండి ఏప్రిల్ 12, 2026 వరకు మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించ బడనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు, దేవతారాధనలు, ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఏప్రిల్ 11, 2026న గ్రామ దేవతలకు సంప్రదాయ రీతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ శాంతి, సస్యశ్యామలత కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సమీప గ్రామాల భక్తులు కూడా హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు.ముగింపు రోజు ఏప్రిల్ 12న దేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, అనంతరం తీర్థప్రసాదం, అన్నదానం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేయబడుతుంది.ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ జయంతి భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాట అశోక్ మాట్లాడుతూ, ఏప్రిల్ 14న కరీంనగర్‌లోని జ్యోతిబాపూలే గ్రౌండ్‌లో "అంబేద్కర్ ఆశయ సాధనే ధ్యేయం" అనే నినాదంతో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భారీ సభకు నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ మండల కన్వీనర్ ఎల్లా రవి, కో-కన్వీనర్ రాజేంద్రప్రసాద్, కొల్లూరి సంతోష్, పిట్ల ప్రణయ్, పల్లె వంశీ, పల్లె రాకేష్, శాడిమేలా ప్రభాస్, శాడిమేలా పర్శరాములు తదితరులు పాల్గొన్నారు



## నూతన కార్యవర్గం నియామకం

**విజన్ ఆంధ్ర: చిగురుమామిడి :(ఏప్రిల్ 10 )**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముది మాణిక్యం గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జరిగిన సమావేశం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులు గా బోయిని కొమురయ్య, ఉపాధ్యక్షులుగా కట్ల శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గా జేరిపోతుల కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా కట్ల సంపత్,జేరిపోతుల పోచయ్య,బోయిని లక్ష్మణ్, బోయిని కొమురయ్య,జేరిపోతుల ఎల్లయ్య,కోల పోచయ్య, కోల శ్రీనివాస్,జేరిపోతుల కుమార్, బోయిని బాలయ్య, బోయిని కృష్ణ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కట్ల సుధాకర్, శ్రీను,రాజు, లక్ష్మణ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన విద్యార్థులు

**విజన్ ఆంధ్ర :చిగురుమామిడి (ఏప్రిల్ 10)**



చిగురుమామిడి మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు వృత్తివిద్యపై పది రోజులపాటు ఇంటర్న్‌షిప్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు మోడల్ స్కూల్ కళాశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వేసవి సెలవులు పురస్కరించుకొని విద్యార్థులు మీడియా ఎంటర్టైన్మెంట్,బ్యూటీ అండ్ వెల్నెస్ లో ఇంటర్న్‌షిప్ లో భాగంగా శ్రీ అశ్విక బ్యూటీ పార్లర్ కరీంనగర్ లో,హనుమాన్ డిజిటల్ స్టూడియో లో శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.చదువుతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ తీసుకోవడం ద్వారా విద్యార్థులలో వృత్తి విద్యపై నైపుణ్యం మరింత పెంపొందించే అవకాశం ఉంటుందని, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యం వెలుగులోకి వస్తుందని అన్నారు.ఇంటర్న్‌షిప్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తులో ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయన్నారు.శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరుగుతుందన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12.04. 2026

## జిల్లా కాంగ్రెస్ కమిటీలో కార్యదర్శిగా మిరియాల్ కార్ శ్రీనివాస్ ఎంపిక



**విజన్ ఆంధ్ర, ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలో జిల్లా కార్యదర్శిగా ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన మిరియాల్ కార్ శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన కృషి చేయాలని ఆకాంక్షించారు. మిరియాల్ కార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ నియామకం అవునూరు గ్రామంతో పాటు ముస్తాబాద్ మండలానికి గర్వకారణమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సామాజిక చైతన్యానికి నిలువుటద్దం పూలే



**ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్**

**రామగుండం ప్రతినిధి : ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)**

ఆర్.జి-1 ఏరియా జి.యం. కార్యాలయంలో మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలను ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, సామాజిక సమానత్వం కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు. 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే, అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు ప్రాధాన్యతనిస్తూ 1848లో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తుచేశారు. తన భార్య సావిత్రీబాయిని మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దడమే కాకుండా, అంటరానితనంపై పోరాడి బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి వారికే స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఈ వేడుకలు జరిగాయని, పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని నివాళులర్పించారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష హాల్ టికెట్లు ఆన్లైన్ నుండి డౌన్లోడ్ చేసుకోండి

**మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్**




**విజన్ ఆంధ్ర : చిగురుమామిడి (ఏప్రిల్ 11)**

తెలంగాణ మోడల్ పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి 2026-27 సంవత్సరానికి గాను ప్రవేశ పరీక్ష 19 ఏప్రిల్ 2026 ఆదివారం రోజు నిర్వహించడం జరుగు తుందని ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. 6వ తరగతి ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 4.00 వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను 10 ఏప్రిల్ 2026 నుండి ˉవశ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసు కోవచ్చని, ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించిన విద్యార్థులందరూ ముల్కనూర్ లోని తెలంగాణ మోడల్ స్కూల్లో హాల్ టికెట్ చూపించి ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షలోని 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని, సమాధానాలను ఓఎంఆర్ షీట్లపై గుర్తించాలన్నారు. అభ్యర్థులు ఎగ్జామ్ ప్యాడ్, హాల్ టికెట్, బాల్ పెన్నులు, నీటి సీసా మినహా మరే ఇతర సామాగ్రిని పరీక్షా హాలులోకి తీసుకురావడానికి అనుమతించరని ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ తెలిపారు.

## బెజ్జంకిలో స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామిని

# దర్శించిన కాంగ్రెస్ నాయకులు




**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పోతుగల్ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోతుగల్‌కు చెందిన నాళ్ల చారి సతీమణి ప్రశాంతి, అలాగే బెల్లంకి కళ్లపల్లి గ్రామానికి చెందిన కనపర్తి నరసీమ చారి, ఆయన సతీమణి స్వప్న, వారి కుమారుడు వెంకటేష్, కుమార్తె వాసవి కలిసి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులు ప్రార్థనలు చేశారు. బ్రహ్మోత్సవాల అనంతరం ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతుండగా, భక్తిశ్రద్ధలతో దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామస్థులు కూడా పాల్గొన్నారు

# సమానత్వ సాధనే మన లక్ష్యం

- జ్యోతిబా పూలే
- ఆశయాలను కొనసాగిద్దాం
- విద్యా విప్లవానికి నాంది పలికిన ధీశాలి పూలే
- అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే
- మేయర్ మహంకాళి స్వామి
- మనాలి ఠాకూర్



రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)

అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని రామగుండం మేయర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ మహిళా నేత మనాలి ఠాకూర్ కొనియాడారు. ఈ మేరకు శనివారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజేష్ థియేటర్ సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు జ్యోతిబా పూలే వేసిన పునాదులు నేటికీ ఆదర్శనీయమని కొనియాడారు. కుల వివక్ష లేని సమానత్వ సమాజం కోసం ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన పూలే దంపతుల సేవలను స్మరించుకోవడం మనందరి బాధ్యతని మేయర్ తెలిపారు. విద్యా ప్రాధాన్యతను చాటిచెప్పిన మహాత్ముని అడుగుజాడల్లో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించిన జ్యోతిబా పూలే స్ఫూర్తితో నగరాభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేస్తామని మేయర్ ఈ వేదికపై ఉద్ఘాటించారు. చివరగా సత్యశోధక సమాజం ద్వారా పూలే చూపిన మార్గం నేటి తరానికి దిశానిర్దేశం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. తరతరాలకు నిలిచిపోయే పూలే కీర్తిని కాపాడటమే మన లక్ష్యం కావాలని మేయర్ తన ప్రసంగంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు

## యువతలో క్రీడా స్ఫూర్తి పెంచేందుకు 'కేసీఆర్ కప్'

### -- బీఆర్ఎస్ చల్మెడ లక్ష్మీనరసింహారావు



రుద్రంగి, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కెసిఆర్ కప్ టోర్నమెంటును శనివారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి లక్ష్మీనరసింహారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారితో కాసేపు ముచ్చటించారు. గెలుపు ఓటమి సహజమేనని.. క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని క్రీడాకారుల సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూప రాణి మహేష్, మాజీ ఎంపీటీసీ మంచే రాజేషం, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, మండల మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి నాయకులు కంటి రెడ్డి, దయ్యాల సాగర్, గెంట ప్రశాంత్, రవి,ప్రశాంత్, మణిదీప్, మీసాల అజయ్, మోహన్, మరియు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12.04. 2026

# జీజీహెచ్"లో అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ

- వ్యసన విముక్త సమాజమే లక్ష్యం
- మత్తు వదలండి..

ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందండి

- అందుబాటులోకి రీహాబిలిటేషన్ సేవలు
- బాధితులకు అండగా మెడికల్ ఎక్స్‌పర్ట్స్




**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)**

రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో సమాజంలో పెచ్చరిల్లుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రత్యేకంగా "అడిక్షన్ ట్రీట్మెంట్ ఫెసిలిటీ"ను అధికారులు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీ రామ్ రెడ్డి, ఏసీపీ రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కేంద్రాన్ని ప్రారంభించగా, యువత మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా వారు హితవు పలికారు. వైద్య నిపుణులు డా. అరుణ, డా. కృపాబాయి, డా. రాజు, సైకియాట్రిస్ట్ డా. రవివర్మ మాట్లాడుతూ వ్యసనాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలను వివరించడంతో పాటు, బాధితులు సరైన సమయంలో చికిత్స పొందితే తిరిగి సాధారణ స్థితికి చేరుకోవచ్చని భరోసా ఇచ్చారు. ఈ నూతన కేంద్రంలో డ్రగ్ అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్, సబ్‌స్టాన్స్ ఇంటాక్సికేషన్ కేర్ యూనిట్‌లతో పాటు అధునాతన ఔషధ చికిత్స, పునరావాస సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. వ్యసన విముక్త సమాజ స్థాపన కోసం ప్రజలందరూ ఈ వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనం సాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, స్థానిక అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మత్తు మహమ్మారి నుండి సమాజాన్ని రక్షించే దిశగా రామగుండం ఆసుపత్రిలో ఈ విభాగం ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత వైద్య సేవలను బాధితులు వినియోగించుకోవాలని వైద్య బృందం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది. ఒకే ప్రాంగణంలో కౌన్సెలింగ్, చికిత్స లభించడం బాధితులకు ఎంతో ఊరటనిచ్చే అంశమని సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. యువత మేల్కొని ఆరోగ్యవంతమైన భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

# జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

## అంబేద్కర్ జయంతి ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించిన యువజన సంఘం నాయకులు



మల్యాల, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ):

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద సామాజిక విప్లవకారుడు, సత్యశోధక్ సమాజ్ స్థాపకులు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలను శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం-మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. స్త్రీ విద్య కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం, త్వరలో జరగనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని సర్పంచులు మరియు సంఘ సభ్యులు కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చెవులమద్ది శ్రీనివాస్, దారం ఆది రెడ్డి, బొట్ల జయప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మ్యక లక్ష్మణ్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, జనగం రాములు, పంజాల రమేష్, బెజ్జంకి దుర్గయ్య, బెజ్జకి నరసయ్య సార్, తాళ్ల హరినాథ్, కట్కూరి శ్రీనివాస్, నక్క అనిల్, కోరిపు వెంకటేష్, మల్యాల రమేష్, మ్యకసాయి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పూడూరు గంగస్వామి, నక్క సురేష్, మ్యాదరి వంశవర్ధన్, ముద్దమల్ల స్వామి, నక్క రాజయ్య, ఆకుల బాబయ్య, మడుగుల వెంకటస్వామి, గుడిసె రవి, శనిగారపు తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు

## ముత్యంపేటలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



మల్యాల, ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర ):

మల్యాల మండలం లోని ముత్యంపేట గ్రామానికి చెందిన సిద్దెంకి సౌజన్య గణేష్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గృహప్రవేశం చేస్తున్న సౌజన్య-గణేష్ దంపతులకు ఎమ్మెల్యే సత్యం తరుపున బత్తిన శ్రీనివాస్, మ్యాక లక్ష్మణ్ నూతన వస్త్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదవాడి సొంతింటి కల సాకారం కావడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే సామాన్యుడి అభ్యున్నతి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ




**కరీంనగర్ (విజన్‌ఆంధ్రబ్యూరో) మార్చ్11**

కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈనెల 14న నిర్వహించే అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ చిత్ర మిశ్రా.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు ,కార్యనిర్వహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక

ఆదివారం, 12.04. 2026

## ఇంటింటికీ అవగాహన



రాయికల్,ఏప్రిల్ 12(విజన్ ఆంధ్ర):

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బడిబాట కార్యక్రమం నేడు అల్లీపూర్ గ్రామంలో ఉత్సాహంగా జరిగింది. జడ్పీహెచ్ఎస్ అల్లీపూర్ ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, యుపిఎస్ అయోధ్య, యుపిఎస్ ఉప్పుమాడుగు, అల్లీపూర్ గడికోట పాఠశాలల ఉపాధ్యాయులు మరియు గ్రామ మహిళా సంఘ సభ్యులు కలిసి ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన కొనసాగుతోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పిల్లలందరినీ బడికి పంపే బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని, గ్రామాల్లో 100 శాతం ప్రవేశాలు సాధించాలని మహిళా సంఘ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మహిళా సంఘ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**రాయికల్, మార్చి 12(విజన్ ఆంధ్ర):**

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఇటిక్యాల ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆత్మ జిల్లా అధ్యక్షులు కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రి గౌడ్ హాజరయ్యారు.డా. బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, విద్య, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను వక్తలు కొనియాడారు. విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థుల పాటలు, ప్రసంగాలకు బహుమతులు అందజేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పూలే విగ్రహాలు ప్రతిష్టించే వరకు పోరాడుతాం

### బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల నిరసన



**కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 11**

,మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనుబంధ సంఘాల నాయకులు , కార్పొరేటర్లు , కుల సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు..కరీంనగర్లోని జ్యోతిబాపూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే జయంతి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరు పరుశు రామ్ గౌడ్ , స్థానిక కార్పొరేటర్లు పడాల అజయ్ , అన్నం లక్ష్మీ ప్రకాష్ , చొప్పరి జయశ్రీ , బోయిన్పల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి , పొన్నం మొండయ్య , దేశ శిల్పా వేదాద్రి ముఖ్య అతిథిగా విచ్చేసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అని తెలిపారు. చదువు ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని తన భార్య సావిత్రిబాయి పూలే చదువు నేర్పించి బాలికల పాఠశాలలు ఏర్పాటు చేసిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. ఈ మానవమూర్తుల విగ్రహాలు ప్రతిష్టించాలని అప్పటి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ , కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ , మున్సిపల్ కమిషనర్ కృష్ణ భాస్కర్ , బీసీ సంక్షేమ శాఖ అధికారులకు కూడా వినతి పత్రం మరియు నిరసన చేసినా కూడా ఎలాంటి స్పందన లేదు.. పూలే ఆశయాల సాధనకై అన్ని బీసీ సంఘాల నేతలు కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున చేరుకుని జ్యోతిబాపూలే మైదానంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వచ్చే జయంతి , వర్ధంతి నాటికి ఆదర్శ దంపతుల విగ్రహాలు ప్రతిష్టించాలని , కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులకు విన్నవించుకుంటున్నాము.. ఈ కార్యక్రమంలో జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశి పెద్ది శ్రీధర్ రాజు , బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్ , నర్సింగ్ రోజు శ్రీనివాస్ , బీసీ మహిళా సంగం అధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి, గుంటి స్వరూప , మంతెన కిరణ్ , దుప్పట్పల్లి మురళి , మియాపురం రవీంద్ర చారి , కాయతోజి బ్రహ్మచారి , జివిఎస్ ఆనంద్ , ఐల ప్రసన్న జోలాపురంశ్రావణి , పల్ల బోయినతిరుమల , నాగారం పల్లవి , కవిత , జల , గుమ్మడి శ్రీనివాస్ తోపాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి**

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో) మార్చ్ 11..**

సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్.. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లికలెక్టర్‌లి మాట్లాడారు.ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు.సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే లిమేడిపల్లి సత్యంలి మాట్లాడుతూ 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు.అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం ,మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు.అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రజా సమస్యల



పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.సుడా చైర్మన్ లికోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలి మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం లభిస్తుందని.. జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు.తన భార్య సావిత్రిబాయి కి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారుమేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూలి అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు.డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే.. అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు.ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు.అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ ఆర్టిజన్ల మహా పోరాటం

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 11 (విజన్ ఆంధ్ర)**

రామగుండం విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకోగా, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కార్మికులు ఆందోళనను మరింత ఉధృతం చేశారు. తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్లను పాత ఏపీ సెబ్ నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారిని సెకండ్ గ్రేడ్ కార్మికులుగా పరిగణించే వివక్షను వెంటనే వీడాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. గతంలో 1998 నుండి 2014 వరకు విద్యార్హతల ఆధారంగా చేపట్టిన కన్వర్షన్ ప్రక్రియను ప్రస్తుత కార్మికులకు కూడా వర్తింపజేయాలని, ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. 12(3) ఒప్పందం ప్రకారం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని, ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని కార్మికులు స్పష్టం చేస్తున్నారు. సమాన పనికి సమాన గౌరవం దక్కాలని, ప్రభుత్వం దిగివచ్చి 20 వేల కుటుంబాల భవిష్యత్తును కాపాడే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఈ ఉద్యమాన్ని రాష్ట్ర రాజధాని స్థాయికి తీసుకెళ్తామని ఆర్టిజన్లు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ నాయకులు కొంకటి శ్రీనివాస్, వడ్డేపల్లి సురేష్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, మల్లారపు ప్రభాకర్, జి. కిరణ్, ఎస్.రవి, బోరే శ్రీనివాస్, సందీప్, శ్రీనాథ్, ఆర్.రమేష్ తదితరులు పాల్గొని, ఆర్టిజన్ల జీవితాల్లో వెలుగులు నింపే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు

ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
ఆదివారం, 12.04. 2026

# 18 న తిమ్మాపూర్ ఉప మండలం హిందూ సమ్మేళనం

..కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 11.

తిమ్మాపూర్ ఉప మండలం ( అలుగునూరు, మహాత్మ నగర్, తిమ్మాపూర్, పోరండ్ల, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, కొత్తపల్లి ) గ్రామాల హిందూ సమ్మేళనం ఈనెల 18వ తేదీ, శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు రామకృష్ణ కాలనీ గ్రామపంచాయతీ సుభాష్ నగర్ పరిధిలోగల శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయ ప్రాంగణం , అంగారిక టౌన్ షిప్ వద్ద నిర్వహించనున్నారు. హిందూ సమ్మేళనం నిర్వహణ కోసం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఉత్సవ సమితి పేరిట కమిటీని ఏర్పాటు చేశారు. ఉత్సవ సమితి అధ్యక్షులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, కార్యదర్శిగా రామగుడు సంపత్, ఉపాధ్యక్షులుగా ఆకు మడుపుల నరేంద్ర స్వరూప్ , వంగల అంజిరెడ్డి , తుర్తి సంతోష్ , అలువాల మనోజ్ , రామిడి మహేందర్ రెడ్డి, కొత్త రాజిరెడ్డి , నాంపల్లి సత్యం , కొమ్మెర రామిరెడ్డి, కోశాధికారిగా దుర్శెటి మురళి, ప్రచార కార్యదర్శిగా కొట్టాల శ్రీనివాస్ , ఉప కార్యదర్శులుగా బట్టు కర్ణాకర్, వేల్పుల నరేష్, జక్కుల కుమారస్వామి , రోడ్డ మహేష్ , , గంగు లక్ష్మణ్, ఓంకార్ , నాంపల్లి రమణ , ఓద్నాల రాములు, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ నేదునూరి ప్రసాద్, కొత్తూరి శ్రీనివాస్, కడార్ల శ్రీనివాస్ , చిందం అంజి , ఈనుగొండ అశోక్ రెడ్డి , ఎడ్ల



భూమిరెడ్డి, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి , గడ్డం అరుణ్ ,శేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా గడప శేఖర్ , వినయ్ , సర్వేష్ , మధు , బాలరాజు ,జాప శ్రీనివాస్ రెడ్డి, వకుకలాభరణం శ్రీధర్ , జక్కుల అనిల్ , కడాల శ్రీను , జంగపల్లి నరసయ్య, దుర్శెట్టి అజయ్ , ఎడ్ల అంజిరెడ్డి, పొన్నాల తిరుపతి, బుట్టి వెంకటేష్ , ఎలుక మురళి , కుంట మల్ల ప్రేమ్ చంద్, కురాకుల స్వామి , ఎడ్ల జోగి రెడ్డి , వేల్పుల రవి , సంతోష్ రెడ్డి, సంపత్ రెడ్డి, సతీష్, వీరేందర్ , రాజేందర్ , లక్ష్మయ్య, కుమారస్వామి, లక్ష్మణ్ , వెల్ది అజయ్ , వెంకట్ , రోడ్డ శ్రీకాంత్, పుప్పాల సురేష్, ఎదలాపురం జగదీశ్వరి, ఆవుల కీర్తి , పొలం మల్లేష్, కొమ్మెర వెంకట్ రెడ్డి , వేల్పుల పద్మ, అలువాల వెంకటేష్ , తరుణ్ , వేణు చరణ్ , సుశాంత్ , ఆదిత్య , సాయికుమార్ , సాయి మణితేజ్ , రోడ్డ అశ్రిత్ , సుద్దాల సతీష్ , శ్రీకాంత్, ఓద్నాల పూర్ణచందర్, గడ్డం లక్ష్మణ్ , గోలి కృష్ణారెడ్డి , వెల్ది విజయ్ , సారదండ్ల శ్రీనివాస్ రెడ్డి , సిద్ధ చిరంజీవి , ఓదేలు, దీపిక లతోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా 8 గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్లు , పూజారులతో హిందూ సమ్మేళన పూర్తి కమిటీని శనివారం రోజున ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు మాట్లాడుతూ హిందూ సమాజం నేడు కులం, వర్గాలుగా విడిపోయే పరిస్థితి ఉండకుండా , ఐకమత్యంతో ముందుకు కొనసాగాలనే ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హిందూ సంస్కృతిని, సాంప్రదాయాన్ని , సనాతన ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సంఘం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పిలుపునిచ్చిన పంచ పరివర్తన్ కార్యక్రమాలు సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి లను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ముఖ్యంగా సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా హిందూ సమ్మేళన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈనెల 18 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు తిమ్మాపూర్ ఉప మండలంలోని 8 గ్రామాల హిందూబంధువులందరూ కుటుంబం తో సహా హాజరై హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు,

# సామాజిక సామరస్యానికి పునాది

**ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ**
**పాక సత్యనారాయణ జి**

కరీంనగర్ (విజన్ ఆంధ్ర) మార్చ్ 11..




హిందువుల ఐక్యత , జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది లాంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ జి అన్నారు. తిమ్మాపూర్ ఖండ పర్లపల్లి ఉప మండలం , శ్రీ సీతారామ లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం రోజున నల్లగొండలో హిందూ సమ్మేళనం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందువుల ఐక్యత అనేది సనాతన ధర్మ పరిరక్షణకు, సామాజిక బలపరిస్థితికి అత్యంత ఆవశ్యకమన్నారు. కుల, ప్రాంతీయ విభేదాలను విస్మరించి, హిందువులందరూ ఒకే కుటుంబం గా భావించి, హిందూ ధర్మం , ఆధ్యాత్మిక విలువలు , సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా ఐక్యత సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పడి 100 సంవత్సరాల అవుతుందని , వందేళ్లు ఆర్ఎస్ఎస్ నిరంతరం దేశ హితం, మాతృభూమి సేవ కోసం , హిందూ సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసమే పనిచేసిందన్నారు. వందేళ్ళ ఉత్సవాలలో భాగంగా నేడు పంచ పరివర్తన్ దిశలో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. సామాజిక సమరత, మన సంస్కృతి సాంప్రదాయాలు, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్ , పౌర నియమావళి అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లేలా నేడు సంఘం పనిచేస్తుందన్నారు.జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముక్ తిపర్తి రమాదేవి , వేద పండితులు, పురోహితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ,, సంకసానంద సరస్వతి స్వామి జీ లు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో ఐక్యత అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్థో వైద్యులు శ్రీనివాస్ , సామాజిక సమరత తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు ఖండ కర్యవహ కుమార్, ఖండ కార్యకారిణి, ఉప మండల ప్రముఖులు, మర్క హరికృష్ణగౌడ్ , డి. ప్రదీప్ , ఉత్సవ సమితి బాధ్యులు లతోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఖనిలో జ్యోతిబాపూలే

# 199వ జయంతి వేడుకలు



**గోదావరిఖని, ఏప్రిల్-11 (విజన్ ఆంధ్ర)**

మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. రాజేష్ థియేటర్ కూడలి వద్ద ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి సతీష్ స్వాగతం పలికారు. కోదండ రామాలయ కమిటీ చైర్మన్, కార్పొరేటర్ గట్ల రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా రామగుండం కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. 1827 ఏప్రిల్ 11న జన్మించిన పూలే జీవితాంతం సామాజిక సమానత్వం కోసం పోరాడారని గుర్తుచేశారు. మహిళా విద్యకు ప్రాధాన్యం ఇస్తూ తన భార్య సావిత్రిబాయి పూలేకు విద్యాబోధన చేసి, 1848లో తొలి పాఠశాలను స్థాపించడం ద్వారా సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, దాసరి సాంబమూర్తి, బాలసాని తిరుపతి గౌడ్, వెంగళ బాబు, బాబుమియా, కౌటం సతీష్, కొమ్ము వేణు, నాగరాజు, ముస్తఫా కోటగిరి పాపయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ రాజకీయ పార్టీల, కుల సంఘాల నాయకులు కాలువ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, సీఐటీయూ రాజిరెడ్డి, గొర్రె రమేష్, కొంకటి లక్ష్మణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# చెరువుల సుందరీకరణకు..

# 5.82 కోట్లు



**కరీంనగర్ చెరువుల సుందరీకరణ పనులు షురూ...**
**రూ.5.82 కోట్లు విడుదల**
**కొత్తపల్లి చెరువుకు రూ.2.86 కోట్లు విడుదల**
**రేకుర్తి చెరువు అభివృద్ధికి రూ.1.80 కోట్లు**
**తీగలగుట్టపల్లి చెరువుకు రూ.1.10 కోట్లు మంజూరు**
**పూర్తయిన టెండర్ ప్రక్రియ**
**పనుల ప్రారంభానికి రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కోరిన మేయర్, డిప్యూటీ మేయర్**
**పనులను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి**
**పనులు పూర్తయితే అందంగా మారనున్న చెరువులు**

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, విజన్ ఆంధ్ర**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రేకుర్తి, తీగలగుట్టపల్లి, కొత్తపల్లిలోని చెరువుల సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈనెల నాలుగో వారంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయా పనులను ప్రారంభించనున్నారు. ఆయా చెరువుల సుందరీకరణ, పనుల పటిష్టీకరణ, రక్షణ, నీటి నిర్వహణ కోసం మొత్తం రూ.5.82 కోట్ల నిధులు విడుదలయ్యాయి. అమ్రుత్ 2.0 లో భాగంగా కేంద్రం ఈ నిధులను విడుదల చేసింది. టెండర్ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు ఆయా పనులను ప్రారంభించాలని కోరుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈనెల 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్ సమావేశాలున్నాయని, ఆ సమావేశాలు ముగిసిన తరువాత చెరువుల సుందరీకరణ పనులను ప్రారంభించేందుకు వస్తానని తెలిపారు. ఇక చెరువుల విషయానికొస్తే...కొత్తపల్లి మున్సిపాలిటీలో ఊర చెరువు అభివృద్ధికి రూ.2.86 కోట్లు మంజూరయ్యాయి. ఆయా నిధులతో చెరువు కట్ట బలోపేతం, రక్షణ చర్యలు, అందంగా తీర్చిదిద్దే పనులతోపాటు కాలుష్య నివారణ చర్యలు చేపడతారు. ఈ పనుల కోసం సుమారు రూ.2.25 కోట్ల వ్యయం అంచనా వేయగా, అదనంగా పన్నులు, సెస్సులు, కన్సల్టెన్సీ, ఇతర ఖర్చులతో మొత్తం వ్యయం రూ.2.86 కోట్లకు చేరుకుంది. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి మాల కుంట చెరువుల పునరుద్ధరణ పనుల కోసం రూ.1.10 కోట్లు మంజూరయ్యాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు బండ్‌ను బలోపేతం చేయడం, స్టోన్ పిచింగ్, ఫిల్టర్ మీడియా, డ్రైనేజ్ వ్యవస్థల ఏర్పాట్లు చేయనున్నారు. అదనంగా బండ్‌పై ఎంఎస్ రైలింగ్, చెరువు పరిసరాల్లో చైన్ లింక్ మెష్ ఏర్పాటు వంటి రక్షణ చర్యలు చేపడతారు. అలాగే సుందరీకరణ చర్యల్లో భాగంగా చెరువు చుట్టూ పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ పనులకు సుమారు రూ. 85.35 లక్షలు కేటాయించారు. ఇక ఇతర ఖర్చుల కింద సీజ్‌నియరేజ్ ఛార్జీలు, జీఎస్టీ, కన్సల్టెన్సీ ఫీజులు, కార్మిక ఎవం, ప్లాంట్ల కొనుగోలు, కాలుష్య నివారణ చర్యలు, అనివార్య ఖర్చులు కలిపి మరో ?24.64 లక్షలు కేటాయించారు. మొత్తంగా ఈ ప్రాజెక్టు వ్యయం ?1.10 కోట్లుగా నిర్ణయించబడింది. పనులు పూర్తయిన తర్వాత చెరువు అందంగా మారడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యం కూడా మెరుగుపడనుంది. కరీంనగర్‌లోని రేకుర్తి పెంటకమ్మ చెరువు అభివృద్ధికి సైతం పై పనుల కోసం రూ.1.80 కోట్లు మంజూరయ్యాయి. అదనంగా చెరువు పరిసరాల్లో పచ్చదనం పెంపు చర్యలు తీసుకోనున్నారు. నీటి నిల్వను కాపాడేందుకు ఆర్‌సీసీ ఓపెన్ డ్రెయిన్ నిర్మాణం చేపడతారు. మొత్తం పనుల ఖర్చు సుమారు రూ.1.36 కోట్లుగా ఉండగా, సీజ్నియరేజ్, జీఎస్టీ, కన్సల్టెన్సీ ఛార్జీలు, ఇతర అనుబంధ వ్యయాలు కలిపి మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.1.80 కోట్లకు చేరింది. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత ఆయా చెరువులు అందంగా మారడంతో పాటు నీటి సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన

**విజన్ ఆంధ్ర, ముస్తాబాద్**


ముస్తాబాద్ గ్రామంలో ఈరోజు ప్రజాబాట కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో -27 ట్రా న్స్ఫార్మర్ పరిధిలోని రైతులు పాల్గొ న్నారు. సహాయ ఇంజనీర్ (ఏఈ) విష్ణు తేజ, లైన్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది రాం బాబు, దేవేందర్ చారి తదితరులు హాజ రయ్యారు. ఈ కార్య క్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొని తమ సమ స్యలను వెల్లడించగా, అధికారులు వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.




### కరీంనగర్‌లో వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో

## అల్పాహారం పంపిణీ

**కరీంనగర్, ఏప్రిల్ 11, విజన్ ఆంధ్ర :**



వాసవి వనిత వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9:00 గంటలకు పట్టణంలోని స్లమ్ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమం క్లబ్ కోశాధికారి కూతురు స్నేహితురాలు, ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న హర్షిత సౌజన్యంతో జరిగింది. క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి, హర్షిత ఈ సేవా కార్యక్రమానికి సహకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గంప హారిణి, ప్రధాన కార్యదర్శి కేశెట్టి విశాల పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు